
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



సంగారెడ్డి 5 మెదక్

జిల్లాల వార్తలు

ఆదివారం 27 అక్టోబరు 2024

వారాంతపు సంతలతో
తీరని చింత 8
● శివ్వంపేట మండలంలోని గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా విక్రయాలతో తప్పని ట్రాఫిక్ ఇక్కట్లు



ఆయుధం.. ఇలా పట్టేస్తాం

విద్యార్థులకు ఆయుదాల గురించి వివరిస్తున్న సంగారెడ్డి ఎస్పీ రూపేష్

సంగారెడ్డి క్రైం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరు వీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఫ్లాగ్‌డే కార్యక్రమాల్లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం, ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు పోలీసుశాఖ పనితీరుపై అవగాహన కల్పించారు. 350 మంది విద్యార్థులు హాజరయ్యారు. పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆయుధాలు, వాటి పనితీరును విద్యార్థులకు వివరించారు. రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, యువకులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. 61 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్, అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటి సంగారెడ్డి జిల్లా మహిళా కలెక్టర్‌ను విమర్శించలేదు

- గత ప్రభుత్వంలో మూడేళ్ల కిందట పురుష కలెక్టర్ గురించి మాట్లాడిన
- ఎప్పుడో మాట్లాడిన మాటలను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు
- బీఆర్ఎస్ సోషల్ మీడియాపై జగ్గారెడ్డి ఆగ్రహం
- ఎవ్వరినీ వదలను.. కోర్టుకు ఈడుస్తా
- ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి



సెల్‌ఫోన్‌లో తనపై వైరల్ అవుతున్న వీడియోను చూపిస్తూ వివరణ ఇస్తున్న జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్, అక్టోబర్ 26(ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ హయాంలో మూడేళ్ల కింద సంగారెడ్డి జిల్లా అప్పటి పురుష కలెక్టర్‌పై తాను చేసిన విమర్శలను బీఆర్ఎస్ సోషల్ మీడియా వైరల్ చేయడంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎప్పుడో మాట్లాడిన మాటలను ఇప్పటి సంగారెడ్డి మహిళ కలెక్టర్ గురించి విమర్శలు చేసినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన విమర్శలు ప్రస్తుత మహిళా కలెక్టర్ గురించి కాదని మూడేళ్ల క్రితం ఇక్కడ పనిచేసిన పురుష కలెక్టర్ గురించి అని వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను దుష్ప్రచారం చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వ్యక్తిని వదిలిపెట్టబోనని హెచ్చరించారు. లీగల్ చర్యలు తప్పవని తెలిపారు. వాడిని పట్టుకుని ప్రజల ముందు నిలబెడతానని జగ్గారెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు.

ముగ్గురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

మెదక్/తూప్రాన్/జహీరాబాద్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : తూప్రాన్, మెదక్, జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. వారి స్థానంలో అధికారులను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఆదేశాలు జారీ చేశారు. మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకీరాంసాగర్‌ను ప్రధాన కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డిని బదిలీ చేశారు. జహీరాబాద్ కమిషనర్‌గా ఖమ్మం జిల్లా మణుగూరు నుంచి ఉమామహేశ్వరరావు బదిలీ అయ్యారు. తూప్రాన్ పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా పి.గణేష్‌రెడ్డి నియామకం అయ్యారు. ప్రస్తుతం కమిషనర్‌గా పనిచేసిన ఖాజా మొయిజొద్దీన్‌కు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు.

టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

● మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా తాత్కాలికంగా నెలకొల్పే టపాసుల దుకాణాలకు డివిజన్ స్థాయి అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో సూచించారు. అనుమతి లేకుండా ఎవరైనా దుకాణాలను ఏర్పాటు చేస్తే వారిపై పేలుడు పదార్థాల చట్టం 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలన్నారు. దుకాణాలను నెలకొల్పే వారు జనావాసాలకు దూరంగా ఖాళీ ప్రదేశాలల్లో ఏర్పాటు చేయాలని, ఈ ప్రదేశానికి సంబంధించిన ఎన్‌వోసీ సర్టిఫికెట్‌ను పొందుపర్చాలని పేర్కొన్నారు. దుకాణాల మధ్య వ్యత్యాసం 3 మీటర్లు, గృహాలకు 50 మీటర్ల దూరంలో ఉంచాలని తెలిపారు. నీరు, ఇసుక తదితర అగ్నిమాపక సామగ్రిని తప్పనిసరిగా విక్రయ దుకాణాల వద్ద సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.



వీరన్న గూడెం కళాకారులు తయారుచేసిన అద్భుత చెక్క బొమ్మలు

చెక్కబొమ్మలంటే కొండపల్లి, ఏటికొప్పాక గుర్తుకొస్తాయి. కానీ, సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడెం లక్కబొమ్మలకు ప్రసిద్ధిగాంచింది. తమ హస్తకళా ప్రావీణ్యంతో జీవం ఉట్టిపడే బొమ్మలను రూపొందిస్తున్నారు ఇక్కడి కళాకారులు. దేవుడి రూపాల నుంచి పిల్లలు ఆడుకునే చిన్ని చిన్ని బొమ్మల వరకు రకరకాల ఆకారాల్లో ఆకర్షణీయమైన లక్క బొమ్మలను తయారుచేస్తున్నారు. సంతలు, జాతరలతో పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసే హస్తకళ ప్రదర్శనలో ఈ బొమ్మలను విక్రయిస్తుంటారు. హైదరాబాద్‌లో ఎక్కడ హస్తకళా మేళా జరిగినా వీరన్నగూడెం లక్కబొమ్మల స్టాల్ ఉండాల్సిందే.

– గుమ్మడిదల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి)

సండే స్పెషల్



వీరన్న గూడెం గ్రామంలో చెక్క బొమ్మల తయారీలో నిమగ్నమైన మహిళా కళాకారుల

చూడచక్కని లక్క బొమ్మలు

హస్తకళా కేంద్రంగా వీరన్నగూడెం

జీవం ఉట్టిపడేలా అందమైన రూపాల్లో తయారీ

40 ఏళ్లుగా ఇదే వృత్తిలో 37 కుటుంబాలు



తయారుచేసిన బొమ్మలు

గుమ్మడిదల మండలం వీరన్న గూడెం గ్రామంలో కొన్ని కుటుంబాలు చెక్కలను అందమైన బొమ్మలుగా చేసి విక్రయించే వృత్తినే జీవనాదారంగా చేసుకున్నారు. 40 ఏళ్లుగా లక్క బొమ్మలను తయారు చేసి విక్రయిస్తూ బతుకుతున్నారు. గ్రామానికి చెందిన 37 కుటుంబాలు ఈ హస్తకళలో ప్రావీణ్యం సంపాదించాయి. గతంలో వీరి కళా నైపుణ్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం చెక్క బొమ్మలు తయారు చేసుకునేందుకు రూ.70 లక్షలతో 2019లో కామన్ ఫెసిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఎక్కువ మంది బొమ్మలు తయారు చేసుకునే వీలుండేలా భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. బొమ్మల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ఒకరిని నియమించారు. ఒకేసారి 20 మంది ఇక్కడ ఏర్పాటు చేసిన యంత్రాల సహాయంతో బొమ్మలను తయారు చేసుకుంటారు.

పాలకుడిసె కర్రతో తయారీ

వీరన్నగూడెం హస్త కళాకారులు బొమ్మలు తయారు చేసుకునేందుకు పాలకుడిసె కర్రను వినియోగిస్తారు. ఈ చెక్కను ప్రత్యేక యంత్రాన్ని ఉపయోగించి కావలసిన ఆకారంలో తీర్చిదిద్దుతారు. ఇలా ఓ ఆకారంలోకి తీసుకొచ్చిన బొమ్మకు ఫినిషింగ్ ఇచ్చేందుకు మొగిలి ఆకును వినియోగిస్తారు. ముఖ్యంగా బండ్లు, పీడికిలి, పీటలు, గులపెట్టే కోలలు, రోకలి, ఇసత్రాలు, దొంతులు, స్కిప్పింగ్ స్టిక్స్, గణపతులు, ఏనుగు, కోతులు, గుర్రాలు, కుందేలు లాంటి అన్ని రకాల ఆకారాల్లో లక్క బొమ్మలను రూపొందిస్తారు.

ప్రోత్సాహం కరువు.. వృత్తికి దూరం

అందమైన రంగురంగుల బొమ్మలు తయారు చేస్తున్న కళాకారులకు కష్టాలు తప్పడం లేదు. వారికి కావల్సిన కర్ర కోసం అడివికి వెళితే అటవీ అధికారుల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నదని చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం లేకపోవడం మార్కెట్లో బొమ్మలకు గిరాకీ తగ్గడంతో కళాకారులు వృత్తికి దూరం కావలసి వస్తుంది. బొమ్మలు తయారు చేసే యంత్రాలతో

తరువాయి 8వ పేజీలో

కొత్తగా 5 మున్సిపాలిటీలు



ఇస్నాపూర్ : పటాన్‌చెరు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన ఇస్నాపూర్‌లో ప్రస్తుతం 19,136 జనాభా ఉన్నారు. చిట్కుల్, రుద్రారం, లక్డారం, పాశమైలారం గ్రామాలను కలుపుతుండగా 45,212 మంది జనాభా అవుతున్నది.

భానూర్ : పటాన్‌చెరు మండలంలోని మరో మేజర్ గ్రామపంచాయతీ భానూర్‌తో 18,406 మంది జనాభా ఉన్నది. నందిగామ, క్యాసారం గ్రామాలను కలిపితే 26,001 మంది జనాభాకు చేరుతున్నది. భానూర్‌ను సైతం మున్సిపాలిటీగా ప్రతిపాదించారు.

ఇంద్రేశం : పటాన్‌చెరు మండలంలోని ఇంద్రేశంలో 5,527 మంది ఉండగా, పక్కనున్న బచ్చుగూడ, రామేశ్వరంబండ, ఐనోల్, పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల గ్రామాలను కలపనున్నారు. దీంతో 16,057 మంది జనాభాకు పెరుగుతుంది. వీటన్నింటితో ఇంద్రేశం పేరిట కొత్త మున్సిపాలిటీని ప్రతిపాదించారు.

గుమ్మడిదల : గుమ్మడిదల మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చాలనే డిమాండ్ చాలారోజులుగా ఉంది. ఎట్టకేలకు జాబితాలో పేరు చేరింది. బొంతపల్లి, వీరన్నగూడెం, దోమడుగు, అన్నారం పంచాయతీలను కలుపుతూ గుమ్మడిదల పేరిట మున్సిపాలిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

గడ్డ పోతారం : జిన్నారం మండలంలోని మేజర్ పంచాయతీగా ఉన్న గడ్డ పోతారంను మున్సిపాలిటీ జాబితాలో చేర్చుతూ ప్రతిపాదించారు. ఖాజిపల్లి, మాదారం, లక్ష్మీపతిగూడెం, వావిలాల, నల్తూరు గ్రామాలను కలుపుతూ గడ్డ పోతారం మున్సిపాలిటీని ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తున్నది. ఒకట్రెండు గ్రామాల్లో మార్పులు జరగవచ్చు.

ఝు

కొత్తగా ఏర్పాటయ్యే మున్సిపాలిటీలు

- పరిసర గ్రామాలను కలుపుతూ పట్టణాలుగా
- ప్రతిపాదనలు పంపిన జిల్లా యంత్రాంగం
- అతి త్వరలోనే సర్కారు నుంచి గ్రీన్‌సిగ్నల్
- అత్యధిక మున్సిపాలిటీల జిల్లాగా సంగారెడ్డి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, అక్టోబరు 26 : సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఐదు మున్సిపాలిటీలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు త్వరలోనే ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయనున్నది. గుమ్మడిదల మండల కేంద్రంతోపాటు పటాన్‌చెరు మండలంలోని ఇంద్రేశం, భానూరు, ఇస్నాపూర్, జిన్నారం మండలంలోని గడ్డపోతారం ఈ జాబితాలో ఉన్నాయి. మేజర్ గ్రామపంచాయతీలుగా ఉన్న ఇవి ఇక పట్టణాలుగా మారనున్నాయి. ఇకపై పంచాయతీ ఎన్నికలకు బదులుగా మున్సిపల్ ఎన్నికలను నిర్వహించనున్నారు.

పట్టణీకరణ వైపు..

సంగారెడ్డి జిల్లా వేగంగా పట్టణీకరణ వైపు సాగుతోంది. గ్రామాలన్నీ విస్తరిస్తున్నాయి. పారిశ్రామికంగా నలుదిశలా వ్యాపించడంతో ఇక్కడ ఉపాధి నిమిత్తం వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకునేవారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాల వాళ్లు ఇక్కడే ఓటు హక్కు పొందుతున్నారు. సొంతంగా ఇళ్లు నిర్మించుకుంటున్నారు.

తరువాయి 8వ పేజీలో

సంగారెడ్డి ఇక సుడా

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా)ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 186 జీవోను శుక్రవారం రాత్రి విడుదల చేసింది. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలు, 466 గ్రామ పంచాయతీలు ఈ సుడా పరిధిలోకి రానున్నాయి. సంగారెడ్డి, అందోలు-జోగిపేట, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్ మున్సిపాలిటీలతో పాటు 20 మండలాల పరిధిలోని 466 పంచాయతీలను సుడా పరిధిలోకి చేరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని తెల్లాపూర్, అమీన్‌పూర్, ఐడీఏ బొల్లారం మున్సిపాలిటీలతో పాటు 180 గ్రామ పంచాయతీలు ఇప్పటికే హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్నాయి. వీటిని మినహాయించి మిగిలిన మున్సిపాలిటీలు, పంచాయతీలన్నింటినీ సుడా పరిధిలోకి తీసుకువస్తున్నారు. సుడాకు ప్రస్తుతానికి కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. వైస్ చైర్మన్‌గా అదనపు కలెక్టర్, సభ్యులుగా మున్సిపల్ శాఖ, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్లు, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీలు వ్యవహరించనున్నారు.

పాఠశాలలకు పారిశుధ్య నిధులు

1217 పాఠశాలలకు రూ.2.15 కోట్లు విడుదల

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : సర్కారు బడుల్లో పారిశుధ్య నిర్వహణకు ఎట్టకేలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. సంగారెడ్డి జిల్లాలోని 1,217 ప్రభుత్వ పాఠశాలలకు రూ.2.15 కోట్లు నిధులను విడుదల చేసింది. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలకు సంబంధించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల ఖాతాలో నిధులు జమ చేసింది. నిధులు విడుదల చేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బడుల్లో పారిశుధ్య నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు ప్రధాన సమస్యగా ఉండేది. గతంలో స్కావెంజర్లు ఉండేవారు. వారిని తొలగించాక ఆ బాధ్యతను స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీలకు అప్పగించాక, ఆ శాఖలు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో బడుల్లో పారిశుధ్య నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు ఓ సవాల్‌గా మారింది. కొందరు సొంత డబ్బు వెచ్చించిన సందర్భాలున్నాయి. పాఠశాలల్లో స్కావెంజర్‌ను నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇక పారిశుధ్య పనులకు సంబంధించిన సమస్యలు తీరనున్నాయి.

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు బాధ్యతలు

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించింది. పిల్లల సంఖ్యను బట్టి నెలకు రూ.3 వేల నుంచి రూ.20 వేలు మంజూరు చేశారు. 30 మందిలోపు విద్యార్థులుంటే రూ.3 వేలు, 31-100 మంది ఉంటే రూ.6 వేలు, 101-250 మందికి రూ.8వేలు, 251-500 మంది ఉంటే రూ.12 వేలు, 501-750 మంది ఉంటే రూ.15 వేలు, 750కిపైగా విద్యార్థులుంటే రూ.20 వేలును జమ చేశారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్(డీఎంఎఫ్‌టీ)నుంచి జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా పాఠశాలలకు కేటాయించారు. పాఠశాలల్లో శుభ్రతకు సంబంధించిన మెటీరియల్ ఖర్చును దీని నుంచే వెచ్చించాల్సి ఉంటుంది.

మెదక్ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ అర్బన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపానదలు సిద్ధం చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్ అండ్‌బీ, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమస్థానంలో నిలపాలని, దీని కోసం ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతిపాదనలు అందిస్తే.. సీఎం దృష్టి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ అంటే మెతుకు సీమ అని, బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చేలా, చూపరులను ఆకట్టుకునేలా వెల్‌కం బోర్డు తయారు చేయించాలన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతోపాటు కుక్కలు, కోతుల జంతు జనన నియంత్రణ చర్యలు చేపడుతామన్నారు. వైద్య కళాశాల సిబ్బంది క్వార్టర్‌లు, వసతి గృహాల కోసం ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. టూరిజం అభివృద్ధి, ఏడుపాయల ఆలయానికి రోడ్డు విస్తరణ, హోటల్ కం టూరిజం, గెస్ట్‌హౌస్, మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను గుర్తించాలన్నారు. డిసెంబర్ నాటికి మెదక్ చర్చి వందేళ్ల సంబరాలు నిర్వహించనున్నందున ప్రభుత్వపరంగా అందుకు కావాల్సిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్, మున్సిపాలిటీ పరిధిలోని చిల్డ్రన్స్‌పార్క్, చెరువుల మినీ ట్యాంక్‌బండ్, మెదక్ ఖిల్లా అభివృద్ధి, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ బ్రిడ్జిలు, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీవో శ్రీనివాసరావుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



శ్రీరస్తు.. శుభమస్తు
● మోగనున్న పెళ్లి బాజాలు
● దీపావళి తర్వాత కార్తీక వివాహాలు
7

కళ తప్పిన కళాశాల
● నిరుపయోగంగా రాష్ట్ర హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల
64 మంది టీచర్ల డిప్యూటేషన్లు రద్దు
7

అంతు చిక్కని విద్యార్థినుల అస్వస్థత
● శ్వాసకోశ సమస్యలు, దగ్గుతో సతమతం
● సంగారెడ్డి ఎంసీహెచ్‌లో తొమ్మిది మందికి చికిత్స
7



దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీదేవి 70 - చిలకలగూడ	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	నర్తకి 70 ఎ/సి - అల్వాల్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	వైజయంతి 70 - నాచారం	జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
సినీప్లెక్స్ పపప్రైన్ - ఖైరతాబాద్	సాయిరంగ 70 - మియాపూర్	ASIAN ముకుంద్ 70 - మేడ్చల్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	BR హైటెక్ - మాదాపూర్	మరియు మీ అభిమాన థియేటర్లలో
	సూపర్ 70 - బాలాపూర్	

కె.జి.ఎఫ్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ అందించిన కథతో రాబోతున్న గొప్ప చిత్రం "బఘీర"

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినీటౌన్ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినీటౌన్ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | విమల్ 70 - బాలానగర్

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా
ఎ.ఎం.బి - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	స్కైమాల్ - సనత్‌నగర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	సుధా - శాలిబండ	షా షహెన్‌షా - చింతల్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సినీటౌన్ - మియాపూర్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	సినీ ప్లానెట్ - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00am	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20pm	NTR CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



2డి తెలుగు వర్షన్

గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00	ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

జిపిఆర్ - కూకట్‌పల్లి 11.00,4.45,7.45,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.00am

3డి హిందీ వర్షన్

రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15 | తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,5.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 5.55pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,4.05,10.00	సుధా థియేటర్ - శాలిబండ 12.30,1.10,3.00,3.40,5.30,6.10,8.00,8.40,10.30,11.10
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.20pm	
మంత్రామాల్ - అత్తాపూర్ 1.00,2.30,6.00,7.30,8.30,11.00,11.10	మూవీమ్యాక్స్ - మౌలాలి 3.45pm

2డి హిందీ వర్షన్

స్వప్న 70 - కాటెదాన్ 11.15,2.15,6.00,9.00
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00pm

3డి ఇంగ్లీష్ వర్షన్

వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 11.15,6.15,9.15
శ్రీసాయిరాం 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 6.30,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.15,1.35,4.00,6.25,8.50,11.15	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,11.15,2.50,4.25,7.55,8.25,10.40,11.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,12.45,3.10,4.55,5.35,8.00,10.00,10.25	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.45,2.00,8.05,10.40	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.00,2.30,7.30,10.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 11.05,1.55,7.35,10.30	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,2.40,4.30,9.40,10.40	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 5.00,7.30,10.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.00,7.30,10.00
		సినీటౌన్ - మియాపూర్

SONY PICTURES RELEASE THRU NVR CINEMA 9966963111

నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.45,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.00,6.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am
మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 2.05pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.10pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.15pm	సినిమాస్ - చందానగర్ 10.20pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.10pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20pm

MG MOVIES 9989522999

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,6.15 | అంబలి 70 - సికింద్రాబాద్ 11.15,6.15

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.55am	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.55am	సినిమాస్ - బాలానగర్ 11.10am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40am	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.45pm	శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.40am

NTR CINEMAS

విజయవంతమైన 3వ వారం





మలయాళం వర్షన్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.45,10.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.20pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.20pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00pm
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.45pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 7.15pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50pm	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 7.50,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.45pm	



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00	శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15	తాక్కూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00	వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్
అంబలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,9.15	11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.25,3.05,8.15	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.00,4.50,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25,4.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,4.40,7.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.15,10.40	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30,8.00	సినిమాస్ - బాలానగర్ 4.30,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.30,8.30	సినిమాస్ - చందానగర్ 11.30,7.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 7.55pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,8.15	సినీటౌన్ - మియాపూర్ 11.30,8.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05	మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,8.20	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00,7.20
PVR గలేరియా - పంజాగుట్ట 7.20,10.10	సుధా - శాలిబండ 12.00,5.20	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.10,8.05	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,1.10,7.15	మూవీటైమ్ - అమీర్‌పేట్ 2.00,7.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15,8.15	సత్యం - అమీర్‌పేట్ 10.30,7.15	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 3.30,10.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 2.00,7.55	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,7.30	స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,10.00
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.10,7.55	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,7.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన
5వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.15,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00
SVC ఈశ్వర్ 70ఎంఎం ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.30,7.55,10.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.20,6.40 హిందీ: 3.00,10.20	ఏషియన్ రాధిక - కాప్రా 1.20pm
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,3.55,7.10,10.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,3.00,6.40,10.20	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.20pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30,11.00	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20,6.40,10.20 హిందీ: 3.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.35,11.00 4DX: 1.50pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,3.00,6.40,10.20	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.40pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.10pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,7.20	సినిమాస్ - బాలానగర్ 7.00pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.45,10.20	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.00pm	సినిమాస్ - చందానగర్ 6.40pm
గలేరియా - పంజాగుట్ట 12.40,7.25,11.00		సినీటౌన్ - మియాపూర్ 4.40pm
		రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.50pm
		జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15,10.30
		ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30pm

విజయవంతమైన 3వ వారం





శాంతి 70 - నారాయణగూడ 6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.20
తాక్కూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.00,9.00	సినీప్లెక్స్ పపప్రైన్ - ఖైరతాబాద్ 11.30,6.15
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 - కాటెదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45	ముకుంద్ 70 - మేడ్చల్ 2.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.50,7.50,10.50	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.30,3.40	సినిమాస్ - బాలానగర్ 10.10pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.40,7.20	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,7.30	సినిమాస్ - చందానగర్ 10.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,4.55	సినీటౌన్ - మియాపూర్ 4.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.30,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.40pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55pm	మంత్రామాల్ - అత్తాపూర్ 4.45pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,4.20
PVR గలేరియా - పంజాగుట్ట 4.05pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.15,10.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.00,10.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.35,7.35	స్కైమాల్ - సనత్‌నగర్ 4.00pm

GLOBAL CINEMAS RELEASE

క్రైం కార్నర్

కడుపునొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య


గాడిపల్లి మనోజ్ (ఫైల్)

చేర్యాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చేర్యాల మండలం షబాషీగూడెం గ్రామానికి చెందిన గాడిపల్లి మనోజ్(13) పట్టణంలోని వికాస్ గ్రామర్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. రోజులాగే పాఠశాల నుంచి శుక్రవారం సాయంత్రం ఇంటికి వచ్చాడు. కడుపునొప్పి భరించలేక వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి తండ్రికి చెప్పడంతో మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చి కొమురవెల్లి పోలీసులకు సమాచారమందించారు. మృతుడి తండ్రి నర్సింహులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. శనివారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇదిలా ఉండగా, పాఠశాలలో జరిగిన స్లిప్‌టెస్ట్‌లో మనోజ్ కాపీయింగ్‌కు పాల్పడ్డాడని యాజమాన్యం తెలిపిన సమాచారంతో తండ్రి తోటిమిత్రుల సమక్షంలో మందలించి చేయిచేసుకున్నాడని, ఈ విషయమై మనోజ్ మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలియవచ్చింది.

'మధ్యాహ్న' బియ్యం చోరీ

● పోలీసులకు ఫిర్యాదు

చేగుంట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన బియ్యం చోరీకి గురైన సంఘటన చేగుంట మండల పరిధిలోని కర్నాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాత్రి చోటు చేసుకున్నది. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ శనివారం పాఠశాలకు వెళ్లగా పాఠశాల తాళం పగులగొట్టి ఉన్నది. లోపలికి వెళ్లి చూడగా రూమ్‌లో ఉన్న రెండు సంచుల బియ్యం(క్వింటాల్)ను ఎత్తుకెళ్లారని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు.

న్యూస్ బాక్స్

30న బీసీ కమిషన్ బృందం పర్యటన

● సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 30న సంగారెడ్డి జిల్లాలో వెనుకబడిన తరగతుల (బీసీ) కమిషన్ బృందం పర్యటించనున్నదని సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తికలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా ఈ బృందం 30న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి విచ్చేయనున్నారని వివరించారు. 30వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డిలోని జిల్లా కలెక్టరేట్‌లో కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీసీ వెల్ఫేర్‌తో కూడిన సభ్యుల బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నదని వివరించారు. అభిప్రాయాలను తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా అందజేయవచ్చని సూచించారు. నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరుసెట్లను తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. హాజరయ్యే వారు తమ వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్ సాక్ష్యాలను సంబంధిత కేసుల వివరాలను పేర్కొనవచ్చని కలెక్టర్ తెలిపారు.



శ్రీరస్తు.. శుభమస్తు..

మోగనున్న పెళ్లి బాజాలు

● దీపావళి తర్వాత కార్తీక లగ్గాలు

● కార్తీకమాసంతో మొదలుకానున్న శుభకార్యాలు

సిద్దిపేట కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్తీక లగ్గాలకు సమయం వచ్చేస్తుంది. మరికొద్ది రోజుల్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. దీపావళి తర్వాత దండలు మార్చుకోవడానికి నూతన దంపతులు సిద్ధమవుతున్నారు. పెళ్లి భాజాభజంత్రీలతో, బంధుమిత్రులతో కల్యాణ మండపాలు కళకళలాడనున్నాయి. రెండునెలల తర్వాత మళ్లీ మంచి ముహూర్తాలకు సమయం కలిసి వచ్చింది. క్రోధి నామ సంవత్సరం శ్రావణమాసంలో ఆగస్టు 28 నుంచి మంచి ముహూర్తాలు లేవు. శ్రావణం తర్వాత వచ్చిన భాద్రపద మాసం శూన్యమాసంగా పరిగణించారు. దీంతో భాద్రపదమాసంలో ఎలాంటి ముహూర్తాలు లేవని ఆగమశాస్త్ర పండితులు చెబుతున్నారు. ఆ తర్వాత ఆశ్వీయుజ మాసంలో నిశ్చయ తాంబులాలకు ముహూర్తాలున్నప్పటికీ పెళ్లిలకు ముహూర్తపు తేదీలు లేవు. ఇప్పటికే విజయ దశమి తర్వాత గృహారంబాలు, గృహ ప్రవేశాలున్నా వివాహ ముహూర్తాలు లేవు. ఈ నెల 31న దీపావళి తర్వాత కార్తీకమాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో కార్తీక లగ్గాలతో మొదలై మార్చిలో వచ్చే మాఘమాసం వివాహాల వరకు పెళ్లి ముహూర్తాలున్నాయని ప్రముఖ జ్యోతిష, ఆగమశాస్త్ర పండితుడు ఆచార్య సంకేత శర్మ చెబుతున్నారు. అయితే సంక్రాంతి సమయంలో కొద్దిరోజులు ముహర్తాలు లేకున్నా మాఘమం వరకు ముహూర్తాలకు ఇబ్బందిలేదని చెబుతున్నారు. కార్తీక మాసంలో నవంబరు 3 నుంచి మొదలుకొని 20 నవంబరు వరకు.. మళ్లీ డిసెంబరు 4 నుంచి 25 వరకు వివాహ, శుభ ముహూర్తాలు ఉన్నాయి. డిసెంబరు 25 నుంచి సంక్రాంతి వరకు ముహూర్తాలు లేవు. సంక్రాంతి నిలబెట్టుట అనే ఆచారం వలన ఈ సమయంలో ఎలాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించరు. ఆ తర్వాత మాఘమాసంలో నూతన సంవత్సరం 2025 జనవరి 31 నుంచి వరుసగా పాల్గుణ మాసం వరకు అంటే మార్చి 6వ తేదీ 2025 వరకు శుభ ముహూర్తాలున్నాయి.

రానున్న శుభ ముహూర్తాలివే

రానున్న కార్తీక మాసంతో మొదలయ్యే శుభ ముహూర్తాలు ఉగాది వరకు ఉంటాయి. జనవరిలో వచ్చే సంక్రాంతి సమయంలో కొద్దిరోజులు ముహూర్తాలు లేకున్నా వచ్చే ఏడాది మార్చి వరకు 5 నెలలు శుభ ముహూర్తాలు అందుబాటులో ఉంటాయి. ఈ ముహూర్తాల్లో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఎంతోమంది సిద్ధంగా ఉన్నారు. కార్తీకమాసం నవంబరు 3, 7, 8, 10, 13, 14, 17, 20 తేదీల్లో శుభముమూర్తాలున్నాయి. ఆ తర్వాత మార్గశిర మాసం డిసెంబరు 4, 5, 6, 11, 20, 25 తేదీల్లో ముహూర్త బలం ఉంది. ఆ తర్వాత వచ్చే ఏడాది 2025వ సంవత్సరంలో మాఘ మాసం వివాహాల్లో జనవరి 31 నుంచి మొదలుకొని ఫిబ్రవరి 2, 7, 8, 13, 14, 16, 20, 22, 23 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి. అనంతరం పాల్గుణ మాసం మార్చిలో 2, 6 తేదీల్లో శుభ ముహూర్తాలున్నాయి. ఉగాది తర్వాత నూతన పంచాంగం అనుసరించి శుభ ముహూర్తాలు నిర్ణయిస్తారు.

తారాబలం, చంద్రబలం కుదరాలి



కార్తీకమాసం, మాఘ మాసంలో పెళ్లిళ్లకు ఎక్కువమంది ముహూర్తం నిర్ణయించుకుంటారు. శుభ ముహూర్తాలు ఎక్కువగానే ఉన్నప్పటికీ వివాహ ముహూర్తాలు వధూవరుల వ్యక్తిగత నక్షత్రాల ఆధారంగా నిర్ణయించాలి. ఇద్దరికీ తారాబలం, చంద్రబలం కుదరాలి. వీటితో పాటుగా పంచక రహితం, తిథి, వార, నక్షత్రం పరిగణలోకి తీసుకోవాలి. గృహారంబానికి, గృహ ప్రవేశాలకు, వ్యాపారాలకు యజమాని నక్షత్రాన్ని బట్టి ముహూర్తం నిర్ణయించాలి.

- ఆచార్య సంకేత శర్మ, ప్రముఖ జ్యోతిష, ఆగమశాస్త్ర పండితుడు

హల్దీవాగు నుంచి నీటి తరలింపు

● ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతుల ఆందోళన

● ఆర్డీవో, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు


తూప్రాన్ ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న రైతులు

తూప్రాన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం, కిష్టాపూర్ గ్రామాల మధ్య ఉన్న హల్దీవాగు నుంచి నీటిని అక్రమంగా తరలిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ విషయమై శనివారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, ఇరిగేషన్ ఏఈ అరుణ, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్‌కు ఫిర్యాదు చేశారు. తూప్రాన్ మండలం యావాపూర్ శివారులో సుమారు 90 ఎకరాల ప్రభుత్వ భూమిని మల్లారెడ్డి అనే వ్యక్తి లీజు, కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. హల్దీవాగు నుంచి కిష్టాపూర్ మార్గంలో అక్రమంగా భారీ పైపులైన్ వేసుకుంటున్నట్లు వివరిస్తూ.. 40 హెచ్‌పీ భారీ మోటార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నీటిని అక్రమంగా తరలించడంతో సుమారు 200 మంది సమీప రైతులు రోడ్డు పడతారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డు తెలిపితే మల్లారెడ్డి కేసీఆర్, కన్నారావు పేర్లు చెబుతూ బెదిరింపులకు గురిచేస్తున్నారని వివరించారు. మల్లారెడ్డి నుంచి రైతులకు ప్రాణభయం ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు స్పందించి వారిపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుని న్యాయం చేయాలని రైతులు కోరారు.

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ సందర్శన

నారాయణఖేడ్, అక్టోబరు 26. (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని మణికొండ పురపాలక పరిధిలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, నారాయణఖేడ్, తెల్లాపూర్, జహీరాబాద్‌తో పాటు వికారాబాద్ పురపాలక సంఘాల కమిషనర్లు, పారిశుధ్య కార్మికులు శనివారం సందర్శించారు. చెత్త వ్యర్థాలు, వివిధ వాటి తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ కమిషనర్ జగ్జీవన్, పారిశుధ్య విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.


మల్లికార్జున్‌ఖర్గేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ సురేష్‌షెట్కార్

మల్లికార్జున్‌ఖర్గేను కలిసిన ఎంపీ

నారాయణఖేడ్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ అధ్యక్షుడిగా మల్లికార్జున్‌ఖర్గే బాధ్యతలను చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్‌షెట్కార్ శనివారం మల్లికార్జున్‌ఖర్గేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ మాణిక్యంఠాగూర్‌తో ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మల్లికార్జున్‌ఖర్గే నతృత్వంలో పార్టీ మరింత బలపడుతుందని ఆకాంక్షించారు.

కళ తప్పిన కళాశాల

● నిరుపయోగంగా రాష్ట్ర హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల


నిరుపయోగంగా రాష్ట్రస్థాయి హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల

కోహీర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) 'రాజుల పైసా రాళ్లపాలు' అన్నట్లు రూ.12 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన రాష్ట్రస్థాయి హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల నేడు ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యం మూలంగా పాడుబడిపోతుంది. గ్రామీణ పేద విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సు అందించి వారికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జే.గీతారెడ్డి కృషితో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12 కోట్లు వెచ్చించి సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద రాష్ట్రస్థాయి హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కళాశాల నిర్మాణం పూర్తయినంత వరకు వృత్తి విద్యా కోర్సుపై ఆసక్తి ఉన్న విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరించి తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహించారు. కాంట్రాక్టు నిర్లక్ష్యంతో కళాశాల నిర్మాణంలో ఆలస్యమైనా ఎట్టకేలకు 2017లో నిర్మాణం పూర్తయింది. 2017లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కళాశాల ప్రారంభానికి ఏర్పాట్లు చేసింది. 2017 ఆగస్టు 3న అప్పటి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం జాతీయస్థాయిలో పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసిఈ కళాశాలలో డిగ్రీ తరగతులను నిర్వహించారు. మూడేళ్ల పాటు కళాశాల మంచిగా కొనసాగింది. అయితే కరోనా కారణంగా విద్యార్థులు కళాశాలను విడిచి వెళ్లడంతో నాటి నుంచి నేటివరకూ ప్రవేశాలు లేకపోవడంతో కళాశాల కళ తప్పి రోజురోజుకూ పాడుబడిపోతోంది.

64 మంది టీచర్ల డిప్యూటేషన్లు రద్దు

● కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో ఉత్తర్వులు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లాలో 64 మంది టీచర్ల డిప్యూటేషన్లు, వర్క్ ఆర్డర్లు రద్దు చేస్తూ డీఈవో వెంకటేశ్వర్లు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల డీఎస్సీ ద్వారా పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు నియమితులైన నేపథ్యంలో సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు డీఈవో డిప్యూటేషన్లు, వర్క్ ఆర్డర్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. వాస్తవానికి ఏ మండలంలోని టీచర్లను ఆ మండలాల్లోనే డిప్యూటేషన్లు, వర్క్ ఆర్డర్లు ఇవ్వాలి, అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇతర మండలాలకు టీచర్లను తాత్కాలిక సర్దుబాటు చేయడంతో ఈ మేరకు చర్యలకు ఉపక్రమించనట్లు తెలిసింది.

అక్రమంగా మట్టి తరలింపు

● 10 టిప్పర్లు, ఐదు ఎక్స్‌కవేటర్లు స్వాధీనం


పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న టిప్పర్లు

మనోహరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న పది టిప్పర్లను, ఐదు ఎక్స్‌కవేటర్లను స్వాధీనం చేసుకుని ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు తూప్రాన్ సీఐ రంగకృష్ణ తెలిపారు. మనోహరాబాద్ మండలం కొండాపూర్, ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులోని టీజీఐఐసీ పారిశ్రామికవాడలో శుక్రవారం రాత్రి కొంతమంది అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సీఐ రంగకృష్ణ తన సిబ్బందితో కలిసి టిప్పర్లను పట్టుకున్నామని తెలిపారు. పట్టుకున్న పది టిప్పర్లను, ఐదు ఎక్స్‌కవేటర్లను మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.


జారిపడిన వ్యక్తిని బయటకు తీస్తున్న భక్తులు

జారిపడితే నాకేంటి..

● ఏడుపాయలలో ఈవో వింత వైఖరి

పాపన్నపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలతో ఏడుపాయల లో కొన్ని ప్రాంతాల్లో వరదల మూలంగా పాకూరు పట్టి భక్తులు జారిపడుతున్నా ఈవో పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఏడుపాయల ఈవో కార్యాలయం ఎదుట వరద మూలంగా మొత్తం పాకూరు పట్టింది. అక్కడ నీటిలో కాళ్లు కడుక్కుందామని శనివారం ఉదయం వెళ్లిన చాలామంది భక్తులు జారిపడ్డారు. పది గజాల దూరంలో ఉండి కూడా ఈవో చర్యలు చేపట్టలేదు. ఉదయం నుంచి చాలామంది భక్తులు జారిపడి గాయాల పాలయ్యారు. అక్కడ పాకూరు తొలగించే ప్రయత్నం చేయకపోవగా, బారికేడ్లు ఏర్పాటు చేయలేదు. చాలామంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా.. అక్క ఒక్కరిని కూడా నియమించకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈవో కార్యాలయం ఎదురుగానే ఇంత ఘోరం జరిగినా ఆయన కనీసం పట్టించుకోకపోవడం.. ఈవో తీరుపట్ల భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నోటిఫికేషన్లు ఆపి నిరుద్యోగులను మోసం చేయొద్దు

● ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య


సంగారెడ్డికి చేరుకున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి యాత్ర

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ నోటిఫికేషన్లు ఆపి నిరుద్యోగులను మోసం చేయొద్దని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య సూచించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బస్సుయాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సంగారెడ్డికి చేరింది. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వచ్చేనెల 24న హైదరాబాద్‌లో జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. మాలలకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను గ్రామాల్లో చర్చపెట్టి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్లు వెంకటేశ్వర్లు, రవి, రాంచందర్, రమేశ్, నరసింహయ్య, లింగస్వామి, బాలకిషన్, వెంకన్న, అనిల్, జిల్లా అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షులు అశోక్, జనార్ధన్; అనంతయ్య పాల్గొన్నారు.

మిన్‌పూర్‌లో కొనసాగుతున్న పోలీసు పికెటింగ్

పుల్‌కల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిన్‌పూర్‌లో చెరువులు, కుంటల వాటా విషయమై ముదిరాజ్‌లు, ఇతర కులాలకు మధ్య తలెత్తిన వివాదంతో ఏర్పడిన ఉద్రిక్తత దృష్ట్యా ఏర్పాటుచేసిన పోలీసు పికెటింగ్ కొనసాగుతున్నది. గ్రామంలోని చెరువులు, కుంటల్లో చేపలు పట్టుకునే విషయమై జూన్‌లో ముదిరాజ్‌లు, ఇతర కులాలకు మధ్య వివాదం ఏర్పడి ఘర్షణ పడ్డారు. ముదిరాజ్‌లు ఒక వర్గంగా, గ్రామంలోని మిగిలిన కులాల వారు మరో వర్గంగా ఏర్పడ్డారు. ప్రజల మధ్య నెలకొన్న మనస్పర్థలను తొలగించేందుకు రెవెన్యూ, పోలీసు, మత్స్యశాఖ అధికారులు 21న గ్రామసభ నిర్వహించిన విషయం తెలిసిందే. ఉద్రిక్త పరిస్థితులు ఉత్పన్నమవడంతో జిల్లా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు పోలీసులతో పికెటింగ్‌ను ఏర్పాటుచేశారు. సాధారణ పరిస్థితులు వచ్చేవరకు పికెటింగ్ కొనసాగుతుందని పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపారు. ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు.

'అంతుచిక్కని' విద్యార్థినుల అస్వస్థత

● శ్వాసకోశ సమస్యలు, దగ్గుతో సతమతం

● పిడియాట్రిక్ డాక్టర్ బృందంతో మెరుగైన వైద్యం

● సంగారెడ్డి ఎంసీహెచ్‌లో తొమ్మిది మందికి చికిత్స

● దగ్గరుండి పర్యవేక్షిస్తున్న డీఈవో, సూపరింటెండెంట్


జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తీవ్ర దగ్గు, శ్వాస ఇక్కట్లతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. అయితే శనివారం జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి నుంచి తొమ్మిదిమందిని హుటాహుటిన సంగారెడ్డిలోని ఎంసీహెచ్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. పీడియాట్రిక్ ఐసీయూలో చేర్పినవారిని పీడియాట్రిక్ డాక్టర్ల బృందంతో చికిత్స ప్రారంభించారు. ప్రతి విద్యార్థినీ రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. ప్రతి ఒక్కరికి నిరంతరం ముక్కు ద్వారా ఆక్సిజన్ అందిస్తూ శ్వాస ఇక్కట్లను అదుపు చేసే చర్యలు తీసుకున్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.జి.అనిల్‌కుమార్ దగ్గరుండి బాలికలకు వైద్యమందిస్తున్నారు. కాగా అస్వస్థతకు గురైన విద్యార్థినులను డీఈవో ఎస్.వెంకటేశ్వర్లు పరామర్శించారు. బాలికల ఆరోగ్య పరిస్థితిని ఇరువురు అధికారులు ఎప్పటికప్పుడు కలెక్టర్ వల్లూరు క్రాంతికి సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.అనిల్‌కుమార్ మాట్లాడుతూ దగ్గు, శ్వాస సమస్యలతో ఇక్కడికి వచ్చారని, ఒకరిద్దరికి దమ్ము ఎక్కువగా వస్తుందని, మిగతా వారందరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ప్రాణాపాయం ఏమీ లేదని స్పష్టం చేశారు.

అంతుచిక్కని కారణం

కేజీబీవీ విద్యార్థినులు అస్వస్థత ఎందుకు గురయ్యారనే కారణం మాత్రం అంతుచిక్కడం లేదు. ఫుడ్ పాయిజన్ కాలేదు, తాగునీరు కలుషితం కాలేదు. 191 మంది ఉన్న ఆ విద్యాలయంలో 11 మందికే శ్వాస సమస్యలు, దగ్గు రావడం ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు కేజీబీవీ భవనానికి సీఎస్ఆర్ కింద మహీంద్ర కంపెనీ రంగులు వేస్తున్నది. ఆ వాసనతో బాలికలు అస్వస్థతకు గురైనట్లు కొందరు భావిస్తున్నారు. మూడునెలల క్రితం కూడా భవనానికి రంగులు వేశారని అప్పుడు మాత్రం ఎవరికీ ఏమీ కాలేదని, కానీ ఇప్పుడు అస్వస్థతకు కారణం అదే అని చెప్పలేకపోతున్నామని అధికారులు, ఉపాధ్యాయులు అంటున్నారు. జీజీహెచ్-ఎంసీహెచ్ డాక్టర్లు కూడా అస్వస్థతకు గల కారణాలు స్పష్టంగా చెప్పలేకపోవడం కొంత ఆందోళనకు గురి చేస్తున్నది.

తగ్గని వ్యాధితీవ్రత

జహీరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో గల కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై శుక్రవారం జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రిలో చేరిన విద్యార్థినులకు వ్యాధి తీవ్రత తగ్గలేదు. అయితే శుక్రవారం ఆస్పత్రిలో 11 మంది విద్యార్థినులు వైద్యం నిమిత్తం చేరారు. అందులో ఐదుగురిని సాయంత్రం డిశ్చార్జ్ చేశారు. శనివారం తెల్లవారుజామున డిశ్చార్జ్ విద్యార్థినులు మళ్లీ దగ్గుతుండడంతో తల్లిదండ్రులు భయంతో హుటాహుటిన జహీరాబాద్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఉదయం నుంచి రాత్రివరకు వైద్యులు చికిత్సలు చేశారు. ఆస్పత్రిలో విద్యార్థులకు, రోగులకు మెరుగైన వైద్యమందించడంలో వైద్య సిబ్బంది విఫలమయ్యారని గిరిజన సంఘం నాయకులు సంజీవ్, హీరురాథోడ్, విజయ్ తదితరులు ఆరోపించారు. విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకుని శనివారం ఆస్పత్రికి వచ్చి విద్యార్థినులకు అందుతున్న వైద్యం గురించి ఆరాతీశారు. మెరుగైన వైద్యమందించకపోతే ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు.

అఖిల భారత పశుగణన పోస్టర్ విడుదల

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): 21వ అఖిల భారత పశుగణనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదేళ్లకోసారి ప్రతీ గ్రామంలో 18 రకాల జంతు జాతులను, కోళ్లను లెక్కిస్తారని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో 21వ అఖిల భారత పశుగణన ఈ నెల 26వ తేదీ నుండి ఫిబ్రవరి 2028 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకోసం 138 మంది ఎన్యూమరేటర్లు, 33 మంది పర్యవేక్షకులను నియమించామన్నారు.

పట్టుభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

నారాయణఖేడ్, అక్టోబరు 26.(ఆంధ్రజ్యోతి) ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని నారాయణఖేడ్ ఆర్డీవో అశోక చక్రవర్తి కోరారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయా పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులతో కలసి సమావేశాన్ని నిర్వహించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఉపాధిపనులు నాణ్యతగా ఉండాలి

కంది, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనులు నాణ్యతగా ఉండాలని చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని మక్తాఅల్లూరులో ఇప్పటివరకు జరిగిన ఉపాధిహామీ పనులను శనివారం తనిఖీ చేశారు. ఆయన వెంట సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీలత, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ సుభాష్, స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘువీర్, అడిషినల్ పీడీ బాలరాజు, ఎంపీడీవోవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన

హవేళిఘణపూర్, అక్టోబరు 26; (ఆంధ్రజ్యోతి); హవేళిఘణపూర్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు మహిళల ఆత్మరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మెజీషియన్ నరేష్ తన సైన్స్ మ్యాజిక్ షో ద్వారా వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను విద్యార్థులు వివరించారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

పుల్‌కల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.నరసింహ అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎస్ఎస్ఎస్-సంగారెడ్డి ప్రధాన ఆసుపత్రి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన 107 మంది విద్యార్థులకు ప్రిన్సిపాల్ నరసింహ ధ్రువపత్రాలను అందజేశారు.

గురుకుల ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ

రామాయంపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రామాయంపేట బాలికల గురుకుల నూతన ప్రిన్సిపాల్‌గా సుధారాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ అనారోగ్యంతో చనిపోయింది. ఈ మేరకు సుధారాణికి ఉన్నతాధికారులు ఇక్కడి గురుకులానికి బాధ్యతలు ఇచ్చారు.

వారాంతపు సంతలతో తీరని చింత



రూప్లా తండాలో రోడ్డుపైన నిర్వహిస్తున్న సంత

- శివ్వంపేట మండలంలోని గ్రామాల్లో రోడ్లకిరువైపులా విక్రయాలతో తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు
- రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- సంతలకు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించాలని డిమాండ్

శివ్వంపేట, అక్టోబరు 26:

మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించే వారాంతపు సంతలకు సరైన స్థలాలు లేక రోడ్లపై నిర్వహించడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇక స్థానిక ఇబ్బందులు వర్ణనాతీతం. సంతలో కావాల్సినవన్నీ లభిస్తాయని సంతోషించాలో లేక రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులతో బాధపడాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. వారాంతపు సంతల కోసం ప్రత్యేకంగా స్థలాలు కేటాయించి తగిన ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రూప్లాతండా చౌరస్తాలో ..

కొత్తపేట రూప్లాతండా చౌరస్తాలో ప్రతీ శుక్రవారం నిర్వహించే వారాంతపు సంత వాహనదారులకు ఇబ్బందిగా మారింది. నాలుగేళ్ల క్రితం కరోనా సమయంలో ఇటుక బట్టీలో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఇతర మండలాలకు వెళ్లి తెచ్చుకునే పరిస్థితి లేకపోవడంతో రూప్లా తండా చౌరస్తాలో చిన్నగా ప్రారంభించిన సంత ప్రస్తుతం జోరుగా సాగుతుండడంతో పలు ప్రాంతాల నుంచి వచ్చే వినియోగదారులతో సంత కిక్కిరిసిపోతుంది. సంతకు వచ్చిన ప్రజలు తమ వాహనాలు ఎక్కడ పెట్టాలో తెలియక రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఈ సంతకు మండలం నుంచే కాకుండా తూప్రాన్, నర్సాపూర్, వెల్దుర్తి, కౌడిపల్లికి చెందిన వ్యాపారులతో పాటు రైతులు కూడా వస్తుంటారు. ఈ సంతలో కూరగాయలు, నిత్యావసర సరుకులు, గృహోపకరణ వస్తువుల రోడ్డుకిరువైపులా పెట్టుకుని విక్రయిస్తారు. మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ సంత కొనసాగుతుంది. నర్సాపూర్, కౌడిపల్లి ,వెల్దుర్తి, శివ్వంపేట నాలుగు మండలాలకు వెళ్లే లింకు రోడ్డు కావడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లే వారితో పాటు సంతకు వచ్చేవారు రోడ్డుపైన ప్రయాణించే వారి కార్లు బైకులతో ఈ రోడ్డులో వెళ్లాలంటే సంత జరిగే రోజు ట్రాఫిక్ సమస్య తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి వారాంతపు సంతకు అనుకూలంగా ఉండే విధంగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా స్థలాన్ని కేటాయించాలని వ్యాపారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గోమారంలో అర్థాంతరంగా ఆగిన పనులు

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన గోమారంలోనూ శనివారం రోడ్డు కిరువైపులా నిర్వహించే వారాంతపు సంత కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. మేడ్చల్, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారులకు ఇదే ప్రధాన రహదారి కావడంతో రాకపోకలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రూ.10 వేలు మంజూరు చేయడంతో మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టారు. కూరగాయల మార్కెట్ నిర్మాణానికి నిధులు సరిపోక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో గోమారంలోనూ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా సంత నిర్వహిస్తున్నారు. గోమారం మీదుగా పలు గ్రామాలతో పాటు హైదరాబాద్ వైపునకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి మార్కెట్ నిర్మాణానికి నిధులు కేటాయించి అసంపూర్తి గా నిలిచిపోయిన మార్కెట్ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



నిధుల కొరతతో నిలిచిన మార్కెట్ పనులు

మెదక్ జిల్లాల్లో ట్రైనీ అధికారుల పర్యటన



గిరిజన ఆర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు

నర్సాపూర్, అక్టోబరు 26: శిక్షణలో భాగంగా వచ్చిన ఐదుగురితో కూడిన సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం శనివారం నర్సాపూర్ పట్టణంలో పలు చోట్ల పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. మొదటగా మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టిన పనులు, ఇతర అంశాల వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని గ్రూపు మహిళలకు అందించే వివిధ రుణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు గిరిజన గురుకులాన్ని సందర్శించారు. గిరిజన పాఠశాలలో ప్రత్యేకంగా కొనసాగుతున్న ఆర్ట్స్ పాఠశాలలో వివిధ అంశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల తో మాట్లాడి వారి ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, ఎంపీడీవో మాధవీలత, కమిషనర్ రామకృష్ణారావు, మెప్మా పీడీ ఇందిర పాల్గొన్నారు.

● రామయంపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్మారంలో సమస్యలపై అధ్యయనం చేసిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ బృందం శనివారం రామయంపేట చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, కమిషనర్ లు శాలువాలతో సత్కరించారు. అనంతరం పట్టణంలోని గురుకుల పాఠశాలలు,డంప్ యార్డులను పరిశీలించారు.

నాణ్యమైన గుడ్లు పంపిణీ

శివ్వంపేట, అక్టోబరు 26: ఐసీడీఎస్ ద్వారా అందించే పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకుంటామని పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ పేర్కొన్నారు. 'అంగన్‌వాడీలో కుళ్లిన గుడ్లు పంపిణీ' అనే శీర్షికన శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జిల్లా సంక్షేమ అధికారి స్పందించారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి హైమావతి ఆదేశాల మేరకు జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్, సెక్టార్ సూపర్‌వైజర్ సంతోష అల్లిపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిపోయిన గుడ్లను పరిశీలించి చిన్నారి నింగా శన్విక‌కు నాణ్యమైన గుడ్లను అందజేశారు. సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు

రామాయంపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈ వ్యవసాయ సీజన్‌లో ముందస్తు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులకు ఎంతో మేలు జరుతున్నదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. రామాయంపేట మండల పరిధి దంతేపల్లిలో శనివారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అంతకుముందు రామాయంపేటతో పాటు తొనిగండ్ల, లక్ష్మాపూర్, కాట్రియాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. దంతేపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పది మాసాల్లో చేసి చూపుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్, రామచంద్రగౌడ్, రమేష్‌రెడ్డి, అల్లాడి వెంకటి, సొసైటీ చైర్మన్ బాదే చంద్రం, సీఈవో నర్సింలు, బీసీ, పద్మశాలి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు గంగారం, జయరాం, సంగుస్వామిలు పాల్గొన్నారు.



రామాయంపేటలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

● టేక్మాల్/పుల్‌కల్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన టేక్మాల్, సాలోజిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం టేక్మాల్ తహసీల్దార్ తులసీరాం, ఎంపీడీవో విఠల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది తదితరులు ఉన్నారు. చౌటకూర్ మండలకేంద్రంతో పాటు, కోర్పోలు గ్రామాల్లో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో పర్యవేక్షకుడు వంశీగౌడ్, ముదిమాణిక్యం సొసైటీ ఆధ్వర్యంలో కోడూరులో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ మల్లన్నగారి దుర్గారెడ్డి ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తవద్దు

నర్సాపూర్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ ఐకేపీ కార్యాలయంలో మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13 కేంద్రాలకు చెందిన సీసీలు, వీఏలతో తహసీల్దార్ సమావేశమై వారికి పలు సూచనలు చేశారు.

తూప్రాన్ పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌజ్

తూప్రాన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ పోలీసుస్టేషన్‌లో విద్యార్థులకు శనివారం ఓపెన్ హౌజ్ నిర్వహించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌజ్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఓపెన్ హౌజ్‌లో పాల్గొన్నారు. విద్యార్థులకు సీఐ రంగకృష్ణ, ఎస్ఐ శివానందం, సిబ్బంది పోలీసు చట్టాలు, పోలీసుల విధులు, తుపాకుల పనితీరు, అత్యవసర సేవలు, కేసుల నమోదు, విచారణలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

చూడచక్కని లక్కబొమ్మలు

హస్తకళా కేంద్రంగా వీరన్నగూడెం

(ఐదో పేజీ తరువాయి)

పాటు ఉపయోగించే బొమ్మలు తయారు చేసే యంత్రాలతో పాటు ఉపయోగించే ముడిసరకు సబ్సిడీపై అందించాలని, బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని కళాకారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నారు. వీరన్నగూడెం లక్క బొమ్మలకు మరింత ప్రచారం కల్పించాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ప్రోత్సహించి ఆదుకోవాలి

\- రేష్మ, హస్తకళాకారి, వీరన్నగూడెం

బొమ్మలకు తయారుచేసే ముడి సరుకులకు మార్కెట్లో ఎక్కువ ధర ఉంది. అంత ధరకు కొని బొమ్మలు తయారు చేసి విక్రయిస్తే కూలి గిట్టుబాటు కావడం లేదు. వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి.

ముడి సరుకులను ఉచితంగా అందించాలి

\- ఫామా, హస్తకళాకారుడు వీరన్నగూడెం

లక్క బొమ్మల తయారీకి కావలసిన ముడిసరుకు దొరకడం లేదు. ప్రభుత్వం ఉచితంగా అందించాలి. తయారీ ఆర్డర్లు పెంచాలి. కావాల్సిన కర్రను అందుబాటులో ఉంచాలి.

హస్త కళాకారుల కోసమే ఫెసిలిటీ కేంద్రం

\- శ్రీఫణి, హస్తకళా అభివృద్ధి సంస్థ డిప్యూటీ మేనేజర్, హైదరాబాద్

వీరన్నగూడెం గ్రామ హస్తకళాకారులను ప్రోత్సహించేందుకే సమీపంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఫెసిలిటీ కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రంలో ఇప్పటివరకు 400 మంది కళాకారులకు శిక్షణ అందించాం. సమస్యలను పరిష్కరిస్తున్నాం. రాష్ట్రంలో హస్తకళలను అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం.

కొత్తగా 5 మున్సిపాలిటీలు

(ఐదో పేజీ తరువాయి)

ప్రధానంగా పటాన్‌చెరు, అమీన్‌పూర్, జిన్నారం, గుమ్మడిదల, సంగారెడ్డి, కంది, జహీరాబాద్, సదాశివపేట, కోహీర్, రామచంద్రాపురం మండలాల్లో జనాభా క్రమంగా పెరుగుతోంది. పరిమితికి మించి జనాభా పెరగడం వల్ల గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చడం అనివార్యమవుతోంది.

అత్యధిక మున్సిపాలిటీల నియోజకవర్గం

రాష్ట్రంలోనే అత్యధిక మున్సిపాలిటీలు ఉన్న జిల్లాల జాబితాలో సంగారెడ్డి చేరింది. అలాగే అత్యధిక మున్సిపాలిటీల ఉన్న నియోజకవర్గంగా పటాన్‌చెరు నిలవనున్నది. జిల్లాలో నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్-జోగిపేట, సదాశివపేట, సంగారెడ్డి, తెల్లాపూర్, అమీన్‌పూర్, ఐడీఏ బొల్లారం మున్సిపాలిటీలు ఉన్నాయి. తాజాగా మరో ఐదు కొత్త మున్సిపాలిటీలను ప్రతిపాదించిన క్రమంలో ఈ సంఖ్య 13కు చేరనున్నది. వీటికితోడు భారతీనగర్, రామచంద్రాపురం, పటాన్‌చెరు జీహెచ్ఎంసీ డివిజన్లు ఉన్నాయి. జిల్లాలో దాదాపు సగం జనాభా పట్టణాల్లోనే విస్తరించడం విశేషం. ఇకముందు మరిన్ని మున్సిపాలిటీలకూ అవకాశం కనిపిస్తోంది.

సర్పంచ్‌ల స్థానంలో చైర్మన్లు, కౌన్సిలర్లు

ప్రస్తుతం కొత్తగా ఏర్పాటవుతున్న మున్సిపాలిటీల పరిధిలో 25 గ్రామాలు చేరుతున్నాయి. ఇప్పటిదాకా పంచాయతీలకు సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు ప్రాతినిధ్యం వహించారు. గడిచిన జనవరిలో పంచాయతీ ఎన్నికలు జరిగితే మళ్లీ సర్పంచ్‌లు ఎన్నికయ్యేవారు. కానీ ఆలస్యం కావడంతో ఎన్నికలు నిర్వహించలేదు. ఇంతలోనే మున్సిపాలిటీల జాబితాలో చేరడంతో అందరి అంచనాలు తలకిందులయ్యాయి. ఇకపై ఈ 25 గ్రామాలకు సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఉండబోరు. ఐదు మున్సిపాలిటీలకు ఐదుగురు చైర్మన్లు, పదుల సంఖ్యలో వార్డు కౌన్సిలర్లు ఉంటారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లోనే ఈ మున్సిపాలిటీల రాజకీయం ప్రారంభం కాబోతున్నది. ఇప్పటికే ఆయా గ్రామాల నుంచి రికార్డులను సేకరించి మున్సిపాలిటీ కేంద్రాలకు తరలించే ప్రక్రియ మొదలైంది.

వినియోగంలోకి వస్తేనే మేలు



జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట-శాంతినగర్ మధ్యలో రైల్వేశాఖ ఆధ్వర్యంలో పదేళ్ల క్రితం నిర్మించిన వ్యాపార సముదాయాలు అలంకారప్రాయంగా మారాయి. రైల్వేస్టేషన్‌ను విస్తరిస్తున్న నేపథ్యంలో వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన వ్యాపార సముదాయాల నిర్మాణాలకు అప్పట్లో శ్రీకారం చుట్టినప్పటికీ సంబంధితశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వినియోగంలోకి రావడం లేదు. రైల్వేశాఖ, ప్రైవేటు భాగస్వామ్యంతో సుమారు రూ.20కోట్ల వ్యయంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగడంలేదు. దశాబ్దకాలమైనా నిర్మాణం పనులు పూర్తికాలేదు. పనులను త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

\- జహీరాబాద్,అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి)

హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన పీఎంఆర్



హైమాస్ట్ లైట్లనుప్రారంభిస్తున్న పీఎంఆర్

సదాశివపేట, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 12వ వార్డులోని ప్రధాన జంక్షన్ల వద్ద ఆ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, పీఎంఆర్ ఫౌండేషన్, పీఎంఆర్ డెవలపర్స్ చైర్మన్ పులిమామిడి రాజు హైమాస్ట్ లైటింగ్ సిస్టంలను ఏర్పాటు చేయించి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు పీఎంఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు నీలి శ్రీనివాస్, ప్రతాప్‌గౌడ్, బాంచ సతీష్, మాలె శ్రీను, మాణిక్యం, పరమదాసు, బాంచ లక్ష్మయ్య, పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాల్లెల్మ రాము తదితరులు ఉన్నారు.

కిడ్నాప్ కేసులో యువకుడికి రిమాండ్

చేగుంట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక కిడ్నాప్, అత్యాచార ఘటనలో ఓ యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడని చేగుంట పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ చైతన్యరెడ్డి పోక్సో కేసు నమోదు చేసి విచారణ జరిపారు. శనివారం నిందితుడు పెద్దబాలు భానును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

వైద్యం అందక దూడ మృతి.. రైతుల ఆందోళన

రేగోడు అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సకాలంలో వైద్యం అందకపోవడంతో దూడ మృతి చెందిందని ఆరోపిస్తూ రేగోడులో రైతులు దూడ కళేబరాన్ని పశువైద్య కేంద్రం ముందు ఉంచి ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రేగోడుకు చెందిన రైతు హన్మంతుకు చెందిన దూడ శనివారం ఉదయం అస్వస్థకు గురైంది. రేగోడు పశువుల ఆస్పత్రికి తీసుకురాగా అందుబాటులో ఎవరూ లేరు. ఫోన్ చేసిన గంట తర్వాత ఆసుపత్రికి చేరుకున్నారు. అప్పటికే గేదె దూడ మృతి చెందింది. దీంతో పశువైద్య కేంద్రంలో వైద్యం అందడం లేదంటూ రైతులు ఆందోళన చేశారు. పశు వైద్యాధికారి విరేష్‌ను వివరణ కోరగా ఆస్పత్రిలో సిబ్బంది లేరని, తాను సమయానికి చేరుకున్నానని, అయితే అప్పటికే దూడ మృతి చెందిందన్నారు.

కాంగ్రెస్ నాయకుల తప్పుడు ప్రచారంపై ఫిర్యాదు

జిన్నారం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బొల్లారం మున్సిపాలిటీలో హైడ్రాకు ఫిర్యాదు పేరిట తమపై తప్పుడు ప్రచారం చేస్తూ, సంతకం పోర్జరీ చేశారని మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బొల్లారం మున్సిపాలిటీలో ఇటీవల హైడ్రా అధికారులు పలు కుంటల పరిధిలోని నివాసాలకు ఎఫ్‌టీఎల్ పేరిట మార్కింగ్ చేయగా ఆయా నివాసాలు కూల్చి వేయాలని తన పేరిట హైడ్రా కార్యాలయంలో తప్పుడు ఫిర్యాదు చేశారని మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి ఆరోపించారు. తన సంతకం పోర్జరీ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులపై శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

మా హయాంలోనే మెడికల్ కళాశాలకు బీజాలు



● మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

మెదక్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి). బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మెదక్‌లో మెడికల్ కాలేజీకి బీజాలు పడ్డాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన మెదక్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు అప్పటి మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాధారణ ఎన్నికలకు ముందు వైద్య కళాశాలకు హరీశ్‌రావు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. అనంతరం ప్రభుత్వం మారడం, తదితర పరిణామాలతో పాటు నేషనల్ మెడికల్ కౌన్సిల్ కఠిన నిబంధనలతో కళాశాల మంజూరుకు ఆటంకాలు ఏర్పడినా జిల్లా కలెక్టర్ వైఖరితో సానుకూలమైందన్నారు. కాగా కళాశాలలో వంద మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించాలని, ప్రస్తుతం 50 మందితోనే తరగతులు నడపడం భావ్యం కాదన్నారు. త్వరలోనే శాశ్వత భవన నిర్మాణం జరపాలని, కళాశాలకు అనుబంధంగా నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పాఠశాలకు కంప్యూటర్, సౌండ్‌సిస్టం వితరణ

నారాయణఖేడ్, అక్టోబరు 26.(ఆంధ్రజ్యోతి): విద్యాదానం మహాదానమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి, సామాజిక సేవకురాలు అనుపమారెడ్డి అన్నారు. నారాయణఖేడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం పూర్వ విద్యార్థిని నీరుడి మహేశ్వరి సౌజన్యంతో కంప్యూటర్ సిస్టమ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పుప్పాల కిరణ్ సౌజన్యంతో సౌండ్ సిస్టమ్‌ను ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి, సామాజిక సేవకురాలు అనుపమారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన పేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమన్నారు.

గుమ్మడిదల మున్సిపల్ ప్రతిపాదన నిలిపివేయండి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గుమ్మడిదల కాంగ్రెస్ నాయకులు

గుమ్మడిదల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రాన్ని నూతన మున్సిపాలిటీగా చేసిన ప్రతిపాదనను విరమించుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం మంత్రిని కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగరావు, మద్ది వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎండీ అజాద్, శ్రీహరిలు కలిశారు. ఐదు గ్రామాల విలీనంతో గుమ్మడిదలను మున్సిపాలిటీ చేయాలనే ప్రతిపాదనతో తీవ్రంగా నష్ట పోతామని తెలిపారు. ఈ విషయంలో తగిన నిర్ణయం తీసుకోవాలని వారు మంత్రిని కోరారు.

ప్రాసెస్ సర్వర్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా జడ్జి



మృతుడి భార్య జ్యోతిని పరామర్శిస్తున్న జడ్జి లక్ష్మీశారద

వెల్దుర్తి, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా కోర్టులో ప్రాసెస్ సర్వర్‌గా పని చేసే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా జిల్లా జడ్జి మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. ఆరెగూడెం గ్రామానికి చెందిన కానికె నీలాద్రి (38) జిల్లా కోర్టులో ప్రాసెస్ సర్వర్‌గా పనిచేస్తున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో శుక్రవారం రాత్రి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న మెదక్ కోర్టు జడ్జి లక్ష్మీశారద శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడికి భార్య జ్యోతి, కుమారుడు, కూతురు ఉన్నారు.

మునిపల్లి పీహెచ్‌సీ తనిఖీ

మునిపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఇండియన్ ఆర్గనైజేషన్ (జీఏపీఐవో) ప్రెసిడెంట్ సుంకు సురేందర్‌రావు, ప్రముఖ డాక్టర్ బాల్‌రాజ్ తదితరులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు, గ్రామస్తుల ద్వారా సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.